# యువరాజు కంటే వీరుడినని విర్రవీగిన ఆ మంత్రి కొడుకు రాజయ్యాడా?

## వసుంధర కథ

## దేశమంటే ప్రభువులోయ్

ప్రతిరూప దేశాన్నేలే ధూపసేనుడికి భార్యలు నలుగురైనా కొడుకుమాత్రం రూపసేనుడొక్కడే! అందువల్ల చిన్నతనం నుంచీ రూపసేనుడల్లారు ముద్దుగా పెరిగాడు. ఆ గారాబమతడిని పాడు చేయవలసిందే కానీ సమవయస్కుడైన మంత్రి కుమారుడు చతురవర్మ కారణంగా అలా జరుగలేదు.

రూపసేనుడు విద్యాభ్యాసంపట్ల ఆసక్తి చూపడంలేదని గ్రహించి రాజు ధూపసేనుడతడితో "నీకంటే చతురవర్మ అధికుడు. నా తర్వాత అతడికే రాజ్యం అప్పగిస్తాను" అని బెదిరించాడు.

"నేను యువరాజును, చతురవర్మ మంత్రి కుమారుడు. నేనుకాక అతడు రాజెలాగౌతాడు?" అన్నాడు రూపసేనుడు.

"రాజరికం వంశానుగతం కాదు. సుఖభోగాలకు కాదు. ప్రజలందర్నీ సమర్థంగా సేవించుకునేందుకే రాజరికం నిర్దేశింపబడింది. నీవు విద్యాభ్యాసంలో చతురవర్మకు వెనుక పడ్డావంటే అతడినే రాజును చేస్తాను ప్రజాక్షేమం కోరి నేనాపని చేయకతప్పదు మరి!" అని ధూపసేనుడు ఒకసారి కాదు చాలాసార్లు కొడుకును హెచ్చరించాడు.

ఈ మాటలు రాజునోట చతురవర్మకూడా చాలాసార్లు విన్నాడు. వాటినిబట్టి తను అన్ని విద్యల్లోనూ రూపసేనుణ్ణి మించితే ధూపసేనుడు తననే రాజును చేయగలడని అతడు నమ్మాడు. దానికి తోడు చతురవర్మ ఎంత కష్టమైన విద్యనైనా



యిట్టే నేర్చుకో గలిగేవాడు. అది చూసి అతడిని మించాలన్న పట్టుదలతో రూపసేనుడు కూడా పోటీపడి అన్ని విద్యలూ నేర్చుకున్నాడు. ఆ విధంగా పద్దెనిమిది సంవత్సరాలు నిండేసరికి రూపసేనుడు, చతురవర్మ అన్ని విద్యల్లోనూ ఆరితేరారు. ఇద్దరిలో నూతనదే పై చేయి అన్న విషయం కూడా చతురవర్మ

గ్రహించాడు.

ఒకరోజు చతురవర్మ ధూపసేనుడి అభిప్రాయాన్ని తండ్రికి చెప్పి— "నేనిప్పుడు రూపసేనుడిని అన్ని విధాలా మించినాను. ప్రభువులు నన్నే ఈ దేశ రాజును చేయగలరు!" అని చెప్పాడు.

ఇది వింటూనే మంత్రి కలవరపడి "నీలో యింకా బుద్ధి వికసించలేదు. అధికారంలో ఉన్నవారు తమ బిడ్డలకు తప్ప వేరొకరికి అధికారమివ్వరు" అన్నాడు.

తండ్రి ఎంత చెప్పినా వినకుండా చతురవర్మ మొండి పట్టుపట్టి "ఒక్క సారి నా సమర్థతను నిరూపించే అవకాశమివ్వించు. అప్పుడేం జరుగుతుందో చూడు" అన్నాడు.

మంత్రి బాగా ఆలోచించి ధూపసేనుడిని కలుసుకుని "ప్రభూ! యువరాజు అన్ని విద్యల్లోనూ ఆరితే రాడు. మన యువరాజు సామర్థ్యాన్ని చూడాలని ప్రజలు ముచ్చట పడుతున్నారు. కుమార విద్యాప్రదర్శన కేర్పాట్లు చేయిద్దాం" అన్నాడు.

ధూపసేనుడు అంగీకరించాడు.

ఒక పెద్ద ఆవరణలో బలచాతుర్య ప్రదర్శనకేర్పాట్లు జరిగాయి. ఆ పోటీల్లో పాల్గొనడానికి దేశం నలుమూలలనుంచీ ఉత్సాహవంతులైన యువకులు వచ్చారు. వారందర్నీ మొత్తం రెండువర్గాలుగా విభజించి పోటీలు జరుపగా ఒక వర్గంలో చతురవర్మ, మరో వర్గంలో రూపసేనుడు ప్రథములుగా వచ్చారు. అప్పుడు వారిరువురికీ పోటీ జరిగింది.

ప్రప్రథమంగా జరిగిన కత్తి పోటీలోనే చతురవర్మ క్షణాలమీద రూపసేనుడి చేతిలోని కత్తిని ఎగుర గొట్టాడు. రూపసేనుడి ముఖంలో కత్తివాటుకు నెత్తురు చుక్కలేదు. ఈ పోటీలను తిలకిస్తున్న ధూపసేనుడి ముఖంలో ఆగ్రహం స్పష్టంగా కనబడింది.

అప్పుడు మంత్రి చటుక్కున లేచి నిలబడి "నా కుమారుడు చతురవర్మ యువ రాజుకు చెలికాడు. యువరాజతడిని ప్రాణప్రదంగా ప్రేమిస్తున్నాడు. ప్రాణాలకు మించి ప్రాణస్నేహితుడనభిమానించడం రాజలక్షణం. హృదయమున్న మనిషిగా, రాజలక్షణ సమన్వితుడిగా యువరాజు రూపసేనుడు తన స్నేహితుడిపై కత్తి దూయలేకపోయాడు. ఎదుటనున్న దెవరని ఆలోచించకుండా తమ ప్రతాపాన్ని నిరూపించుకుని మెప్పుపొందాలను కోవడం సేవక లక్షణం. నా తనయుడు చతురవర్మ అందుకనుగుణంగానే ప్రవర్తించాడు జయము రూపసేనుడిదే!" అని చెప్పి కూర్చున్నాడు.

ఆయన మాటలు ముగియగానే "యువ రాజు రూపసేనుడికీ జై!"

అంటూ జయ జయధ్వానాలు మిన్నుముట్టాయి. మహారాజు ధూపసేనుడి ముఖంలో ఆగ్రహం స్థానే అనుగ్రహం వెలసింది. ఆయన ఉచితరీతిని చతురవర్మను సత్కరించాడు.

ఇంటికి వెళ్లాక చతురవర్మ తండ్రిపై తిరగబడ్డాడు. అప్పుడు మంత్రి "బుద్ధిహీనుడా! ఎవరి స్థానాన్ని వారెరిగి ప్రవ

ర్తించాలి. తమకంటె సమర్థులను, ప్రతిభావంతులను ప్రభువులు సహించలేరు. వారికి సైనిక బలము, ప్రజామోదము ఉన్నాయి. వారు ప్రజలను సేవించుకుంటారు. మనము వారిని సేవించుకోవాలి. అధికులమని విర్రవీగామా మనకు ముప్పు తప్పదు'' అని చెప్పాడు.

''సమర్థుడే ప్రజా పాలన కర్హుడని ధూపసేనుడు నాతో పలుమారులన్నాడు. నేను సమర్థుడను కానా?'' అన్నాడుచతుర వర్మ.

''ఆ మాటలు ధూపసేనుడు మనస్ఫూర్తిగా అని ఉంటే ఈనాడు నిండు పేరోలగంలో నేను నిన్ను సేవకుడంటే అభ్యంతర పెట్టలేదేం? ప్రజలు సమర్థుడినే కోరే వారైతే నేనా మాటలనగానే రూపసేనుడికి జయజయధ్వానాలు పలికారేం? బాగా ఆలోచించు. నీవు ప్రజాక్షేమంకోరి రాజు కావాలనుకుంటు న్నావు. తగిన సలహాలతో రాజుకు సాయపడితే అందువల్ల ప్రజాక్షేమం జరుగదా?'' అన్నాడు మంత్రి.

చతురవర్మ లోతుగా ఆలోచించి తండ్రిమాటల్లో నిజమున్నదని గ్రహించాడు. అయితే అతడు దిగులువదలి మనసు దిటువ పర్చుకుని ''రాకుమారుడెన్నటికీ రాకుమారుడే! మంత్రి కుమారుడు మంత్రి కుమారుడే!'' అనుకునేందుకు కొంతకాలం పట్టింది. కొడుకులో వచ్చిన మంచి మార్పుకు మంత్రి సంతోషించి ''ప్రజల సమస్యలనర్థం చేసుకుని వాటికి పరిష్కార మార్గాల న్వేషించడం కాబోయే రాజూ, మంత్రీ యిప్పట్నించీ ప్రారంభించాలి. ప్రభువుతో చెప్పి నీవూ, యువరాజూ దేశాటన చేయడానికి ఏర్పాట్లు చేస్తాను'' అన్నారు.

మరునాడే రూపసేనుడు, చతురవర్మ మారువేషాల్లో దేశాటనకు బయల్దేరారు. ఆరుమాసాల పాటు దేశమంతా తిరిగారు.

దేశ పరిస్థితులు చూసి చతురవర్మ తల్లడిల్లిపోయాడు. తమ ప్రభువు ధూపసేనుడికి ప్రజాక్షేమం కోరిన గొప్పరాజుగా ప్రపంచమంతటా పేరుంది. కానీ దేశంలో పేదరికం నానాటికీ పెరుగుతోంది. అధికారులు అవినీతిపరులుగా ఉంటున్నారు. చాలామంది ప్రజలు మురికి వాడల్లో నివశిస్తున్నారు. కొందరు కేవలం ఆకలికారణంగా చచ్చిపోతున్నారు.



## ధర్మం

''హీరో ఆనంద్ గారిది నిజంగా ఎంతో మంచి మనసు. షూటింగ్‌కి బయల్దేరే ముందు తన యింటిముందే వున్న ఆ యిద్దరు బిచ్చగాళ్ళకి రోజూ ధర్మం చేస్తారు. రియల్లీ గ్రేట్'' అన్నాడు లైట్‌బోయ్ లోకేశం.

'' పిచ్చోడా ఆ బిచ్చగాళ్ళిద్దరూ ఎవరనుకుంటున్నావు. ఆనంద్‌గారితో తొలి సినిమా తీసిన నిర్మాతలు'' చెప్పాడు సర్వేశం.

—ఋషిశ్రీ (కమ్మపాలెం)

"రూపసేనా! నీవు రాజువుకాగానే మనదేశ ప్రజలకు ఆకలన్నది తెలియకూడదు. అంతా పరిశుభ్ర వాతావరణంలో జీవించాలి. మనం మొట్టమొదట సాధించవలసినదిదే!" అని చతురవర్మ రూపసేనుడికి చెప్పాడు.

దేశాటన పూర్తయ్యాక ఆ యిద్దరూ రూపసేనుడికి తమ తమ అనుభవాలు వివరంగా చెప్పారు. ప్రభువు అన్నీవిని "ప్రజల్లో ఆకలి, పేదరికం తొలగించాలంటే కనీసం పది సంవత్సరాలపాటు మనమింకే విషయమూ ఆలోచించడానికి ఉండదు. అప్పుడు మనదేశానికి ప్రపంచంలో ప్రతిష్ఠ ఉండదు. అనునిత్యం దేశ ప్రతిష్ఠను కాపాడుకుంటూ అంతోయింతో పేదరికాన్ని నిర్మూలించడానికి కూడా ప్రయత్నించడం అన్ని విధాలా మంచి పద్ధతి" అన్నాడు.

అప్పుడు పక్కనే ఉన్న మంత్రికూడా "అవును ప్రభూ! ఇటీవల మనం కోట్ల వరహాలు వ్యయం చేసి మనదేశంలో ఏర్పాటు చేసిన ప్రపంచదేశాల శాంతి సమావేశం మనదేశ ప్రతిష్ఠనినుమడింపజేసింది. గత సంవత్సరం మనమేర్పాటు చేసిన ప్రపంచ క్రీడోత్సవాలకు వెయ్యికోట్ల వరహాలైనది. అయితేనేం మనదేశానికీ తమకూ తిరుగులేని గౌరవం లభించింది. ఈ కారణంగానే ప్రజలు తమను గౌరవిస్తున్నారు. తమకోసం కాక తమదేశం కోసం పాటుపడే ప్రభువుల్నే ప్రజలభిమానిస్తారు. గౌరవిస్తారు. ఆరాధిస్తారు. అందుకు తమరే ఉదాహరణ" అంటూ సమర్థించాడు.

చతురవర్మ ఏదో చెప్పాలనుకున్నాడు కానీ చెప్పలేదు. తండ్రికి తను మాట్లాడ్డం యిష్టంలేదని అతడు గ్రహించాడు. అక్కణ్ణించి యింటికి వెళ్ళేక "దేశాటనం చేసి వచ్చేక నా మనసు పాడైపోయింది. దేశంలోని పేదరికాన్నీ, పేదప్రజల ఆకలినీ నిర్మూలించాలనీ ప్రభువు ప్రతికరణశుద్ధిగా ప్రయత్నిస్తే అది అసాధ్యంకాదని నాకనిపిస్తోంది. లోపం ప్రభువులోనే ఉంది. నేను మంత్రిగా ఏమీ సాధించలేను. రాజుగానే సాధించగలను. ఏం చేయాలో నువ్వే చెప్పు" అని తండ్రిముందు తన ఆవేదన వెళ్ళబుచ్చుకున్నాడు.

"ఈ విషయమై నేనూ ఆలోచిస్తాను. నీవు మాత్రం నీ ఆలోచనల నెవరి ముందూ బైటపెట్టకు" అన్నాడు మంత్రి.

ఇలా ఉండగా త్రిరూప దేశానికి మిత్రదేశమైన స్వరూపదేశపు రాకుమారి మందాకినిని ప్రళయ భయంకరుడనే రాక్షసుడెత్తుకుపోయి ప్రచండారణ్యంలో మకాంపెట్టాడు. ఆ రాక్షసుని చంపి మందాకినిని రక్షించిన వారికి తన కుమార్తెనూ, రాజ్యాన్నీ కూడా అప్పగిస్తానని ఆ దేశపురాజు హయగ్రీవుడు ప్రకటించాడు. ఆ రాక్షసుణ్ణి చంపడానికి వెళ్ళిన వారెవ్వరూ తిరిగి రాలేదు. అంతవరకూ వెయ్యిమంది యువకులైనా ప్రాణాలు పోగొట్టుకుని ఉంటారని అంచనా. ఈ వార్త అన్ని దేశాలతోపాటు త్రిరూపదేశానికూడా పాకింది.

అప్పుడు మంత్రి తన కుమారుడితో "ఇక్కడ నువ్వు రాజుకంటే సమర్థుడివి.

ప్రజాక్షేమం కోరిన వాడివి. ఈ దేశంలో ఎప్పటికైనా నీకు ప్రాణప్రమాదమే! కాబట్టి నీవు తక్షణం బయల్దేరి ప్రళయభయంకరుడి అంతుతేల్చి అదృష్టముంటే రాక్షసుణ్ణి చంపి మందాకినిని చేపట్టి స్వరూపదేశాన్నేలగలవు. లేదా ఎప్పుడో ఇక్కడ జరుగవలసిన దక్కడా రాక్షసుడు చేస్తాడు'' అన్నాడు.

తన సామర్థ్యం చూపించుకునేటందుకు చతురవర్మకిది మంచి అవకాశమనిపించింది. అతడు వెంటనే పంచకళ్యాణి గుర్రంమీద బయల్దేరి ఏడు రాత్రులూ, ఏడుపగళ్ళు ప్రయాణంచేసి ప్రచండారణ్యం చేరుకున్నాడు. ఆశ్వాన్నతడు సమీప గ్రామంలో పేదరాసి పెద్దమ్మ యింటవదిలి కాలినడకన అడివిలో ప్రవేశించబోయాడు. అయితే లోపలకెలా అడుగుపెట్టాలో అతడికి తెలియలేదు.

ఆ అడవిచుట్టూ బుసకొట్టే నల్లని నాగులు ప్రదక్షిణం చేస్తున్నాయి. అడుగుమందుకువేస్తే కాటు వేయడానికి సిద్ధంగా ఉన్నాయవి.

అప్పుడు చతురవర్మకు సర్పగంధివేరు గుర్తుకువచ్చింది. ఆ వేరు దగ్గరున్నవాడి జోలికి ఏ పామూరాలేదు. ఆ వేరు వాసన సోకితే పాము లామడ దూరం పారిపోతాయి. ఆ చుట్టుపక్కలంతాగాలించి చతురవర్మ సర్పగంటి వేరును సంపాదించగలిగాడు. అప్పుడతడు అడవిలో అడుగుపెడితే పాములే పక్కగా తొలగి దారిచ్చాయి. చతురవర్మ అలా కొంత దూరం నడిచి ఓ విచిత్ర దృశ్యం చూసి ఆగిపోయాడు.

అక్కడ ఓ చెట్టు కింద రత్నాలు రాసులుగా పోసి ఉన్నాయి. చెట్టుకి అస్థిపంజరాలు వ్రేలాడుతున్నాయి. రత్నాల రాసుల వెనుక పొట్టిగా, భయంకరంగా ఉన్న రాక్షసుడొకడు కూర్చుని ఉన్నాడు. వాడు చతురవర్మను చూసి'' ప్రళయ భయంకరుడన్యాయంగా మనుషుల ప్రాణాలు తీయడం. నీవు కోరేది స్వరూప రాజ్యమే అయితే మొత్తం ఆ రాజ్యాన్ని కొనడానికి యిక్కడున్నవి ముప్పై రత్నాలుచాలు. నేను నీకు వంద యిస్తాను. వద్దని లోపలకు వెళ్ళావో తర్వాత నేను లోపలకు వెళ్ళి నీ అస్థిపంజరం తెచ్చుకుని

## పాపం... కంప్యూటర్లు!



ఇది కంప్యూటర్ యుగం— అయితే కంప్యూటర్ ఎంత తెలివిగలదైనా... దానిని కూడా మోసం చేయవచ్చునని ఈ మధ్యనే అమెరికాలోని క్లేవ్‌లాండ్‌కు చెందిన ఓ యువకుడు రుజువు చేసాడు. ఆ గడుగ్గాయి అమెరికాకు చెందిన అనేక ముఖ్యమైన సంస్థలకు చెందిన కంప్యూటర్‌లలో పొందుపర్చబడిన రహస్య సమాచారాన్ని సేకరించగలిగాడట. దూరప్రాంతాలకు వాడే టెలిఫోన్ సిస్టం సహాయంతో దొంగతనంగా అతగాడు అమెరికన్ 'కాంగ్రెస్'లో జరిగిన చర్చల్ని కూడా ''ట్రాప్'' చేసి తన ఇంట్లో రికార్డ్ చేసుకొన్నాడట! విషయాన్ని తెలిసికొన్న పోలీసులు రంగంలోకి దిగి... అతడి ఇంటిని శోధించి ఎన్నో కంప్యూటర్ డిస్కులను స్వాధీనం చేసికొని అతగాడ్ని కటకటాల వెనక్కు పంపారు.

—జూపిటర్

ఈ చెట్టుకి వ్రేలాడగట్టి వినోదిస్తాను" అన్నాడు.

చతురవర్మ వాడి హెచ్చరికను లెక్క చేయకుండా ముందుకు వెళ్ళాడు. అలా కొంతదూరం వెడిచాక అతడికి మరో దృశ్యం ఎదురయింది. అప్సరసవంటి అందాల యువతిని ఓ పొట్టి రాక్షసుడు వేధిస్తున్నాడు. ఆ యువతి చతురవర్మవంక దీనంగా చూసి "ఓ వీర యువకా నన్ను వీడి బారినుంచి రక్షించలేవా?" అని అడిగింది.

అప్పుడు పొట్టి రాక్షసుడు "వీరయువకా! నీ సామర్థ్యం నాకు తెలుసు నువ్వు నా జోలికి రావంటే నేను నీకు ప్రళయభయంకరుణ్ణి జయించే ఉపాయం చెప్పగలను" అన్నాడు.

"నిన్ను జయించి ఆ ఉపాయం నీచేత చెప్పిస్తాను" అంటూ చతురవర్మ వాడిపై కత్తిదూశాడు. ఆ వెనువెంటనే రాక్షసుడు ఆ యువతి కూడా మాయమయ్యారు.

ప్రచండారణ్యంలోని వింతల కబ్బురపడుతూ చతుర వర్మ ముందడుగువేశాడు. మళ్లీ అలా కొంతదూరం వెళ్ళేసరికి అతడికి మరో దృశ్యం కంటపడింది. ఓ చెట్టు కొమ్మ మీద పక్షి ఒకటి కూర్చుంది. ఆరడుగుల పొడవున్న కాలసర్పం దాన్ని సమీపిస్తోంది. ఆ పక్షి ప్రాణభయంతో అరుస్తోంది తప్పితే ఎగరడంలేదు. చెట్టు క్రింద ఓ పొట్టి రాక్షసుడున్నాడు. వాడు చతురవర్మతో "ఓ వీరయువకా! అది నా పెంపుడు పాము దానికి ఆహారం కావాలని నేనే ఆ పక్షిని కదలకుండా చేశాను ఈ విషయం పట్టించుకోకుండా వెనుక్కుపోతావంటే నువ్వీ ప్రపంచానికే చక్రవర్తివికాగల రహస్యం చెబుతాను" అన్నాడు. చతురవర్మ వాడి మాటలు లెక్క చేయకుండా వొరలోంచి కత్తితీశాడు. అప్పుడు పొట్టి రాక్షసుడు చూస్తూండగా తాళ ప్రమాణానికి ఎదిగి పోయి "ఓరీ! నీవు నన్నే ఎదిరించగల ననుకుంటున్నావా? నన్నెదిరించనిదే నా పెంపుడు పామును వారించలేదు. ఆ పక్షిని రక్షించలేవు" అన్నాడు.

చతురవర్మ ముందు నివ్వెరపోయినా వెనుకడుగు మాత్రం వేయలేదు. రాక్షసుడి ముందతడు మహా పర్వతం ముందు చీమలా ఉన్నప్పటికీ కత్తి దూసి నేర్పుగా గాలిలోకి ఎగిరి చటుక్కున పక్షిని సమీపిస్తున్న కాలసర్పాన్ని కత్తితో సరిగ్గా మధ్యకు నరికాడు. సర్పం రెండు ముక్కలై పట్టుతప్పి నేలమీద పడింది. అందులో ఒక ముక్క రాక్షసుడి మీదపడి కసిగా వాడిని కరిచేసి "నా ప్రాణాలు నా పెంపుడు పామే తీసింది కదా!" అంటూ పెద్దగా అరిచి నేలకూలాడు. మరుక్షణం అక్కడ రాక్షసుడి శవం మాయమై ఓ గంధర్వుడు వెలిశాడు.


తన కనులముందు క్షణాలమీద జరిగిపోయిన ఈ మార్పులన్నీ చూసి కలో నిజమో అర్థంకాక తెల్లబోయి చూస్తున్న చతురవర్మతో గంధర్వుడిలా చెప్పాడు.

"నేనొక గంధర్వుడిని ఒకసారి ధ్యానమగ్నుడై ఉన్న మునిని నా పెంపుడు పాముతో చికాకు పెట్టి ధ్యాన భంగం చేశాను. అప్పుడా ముని నన్ను రాక్షసరూపు ధరించమని శపించి నేను వేడుకోగా

శాపవిముక్తి చెప్పాడు. ఆయన చెప్పిన ప్రకారం కార్యదీక్ష కలిగి, ఎట్టి ప్రలోభాలకూ గురికాక, తనశక్తినే నమ్ముకున్న అసాధారణ వీరయువకుడి కారణంగా నీ పెంపుడు పాము రెండు ముక్కలైనప్పుడు అది నన్ను కరిచి నాకు శాపవిముక్తిని కలిగిస్తుంది. అటువంటి యువకుడిని నావైపు ఆకర్షించుకుందుకు నేను మందాకినిని ఎత్తుకుని వచ్చాను. ఇంతవరకూ మందాకిని నన్వేషిస్తూ వచ్చిన వారెవ్వరూ నీకులా చివరి వరకూ నేను చూపిన ప్రలోభాలకు తట్టుకోలేకపోయారు. మొదట్లో నువ్వు చూసిన అస్థిపంజరాలు వాళ్ళవే! నాకు శాపవిముక్తి కలిగించినందుకు కృతజ్ఞతగా నీకు కొన్ని మంత్ర విద్యలు నేర్పుతాను'' అంటూ అతడు చతురవర్మకు ఆకాశగమనం, అదృశ్యకరణం వంటి కొన్ని మంత్ర విద్యలతడికి నేర్పి ''అదిగో ఆ చెట్టు కొమ్మపై ఉన్న పక్షి స్వరూప రాకుమార్తె మందాకిని! నీవు తాకగానే ఆమెకు నిజరూపం వస్తుంది. కలకాలం మీరిద్దరూ సుఖంగా జీవించండి. మరి నేను సెలవు తీసుకుంటాను'' అని మాయమైపోయాడు.

వెంటనే చతురవర్మ చెట్టు కొమ్మను వంచి ఆ పక్షిని తాకాడు ఆమె వెంటనే అద్భుత సౌందర్యవతి మందాకినిగా మారిపోయింది. ఇద్దరూ ఒకరినొకరు చూసుకున్నారు. తొలి చూపులోనే వారికి ప్రేమ కలిగింది. చతురవర్మ మందాకినితో ''నీహృదయ సామ్రాజ్యాన్నేలడానికి నేను సాధించింది చాలు కానీ స్వరూపదేశాన్నేలడానికి నేనర్హుడినా అన్న విషయం ఋజువు కావాలి'' అని చెప్పాడు. అతడి అభిప్రాయమే తన అభిప్రాయమని మందాకిని అన్నది.

అదృశ్యరూపంలో ఆకాశగమనం చేసి మందాకినితో సహా చతురవర్మ స్వరూపదేశపురాజు హయగ్రీవుణ్ణి కలుసుకున్నాడు. తన కూతురు తిరిగి వచ్చినందుకా ప్రభు అమితానందపడి వెంటనే చతురవర్మకు రాజ్యం అప్పగించడానికి సిద్ధపడ్డాడు. కానీ చతురవర్మ ''ప్రభూ! ప్రభువుల కిష్టులు, ప్రభువుల సంతానాన్ని



రక్షించేవారు, ప్రభువులను సంతృప్తి పరిచేవారు, ప్రభువుల బంధువులు మాత్రమే రాజు కావాలన్న సంప్రదాయం పోవాలి. రాజు పరమోద్దేశ్యం ప్రజారంజకంగా పాలనచేయడం. నాలో ఆ అర్హత, సమర్థత ఉన్నవేమో పరీక్షించుకునే అవకాశం నాక్కావాలి'' అన్నాడు.

చతురవర్మ కోరిన ప్రకారం మందాకిని రాక రహస్యంగా ఉంచబడింది. కూతురికోసం బెంగపెట్టుకుని రాజ మంచం పట్టాడనీ, ఆయన కోలుకనే వ రకూ రాజ ప్రతినిధిగా చతురవర్మ రాజ్యమేలుతాడనీ రాజ్యంలో ప్రకటించబడింది.

ఆవిధంగా రెండు సంవత్సరాలపాటు చతురవర్మ స్వరూపదేశాన్నేలాడు. ప్రజాక్షేమం కోసం తనకు తోచిన పథకాలన్నీ అమలుచేవాడు. అన్నీ సత్ఫలితాలనిచ్చాయి. దేశం అన్ని రంగాల్లోనూ ముందుకు వెళ్ళింది. ప్రజలు చతురవ ర్మపాలనను మెచ్చుకోసాగారు. దేశం ఆర్థికంగానూ, సైనికపరంగానూ కూడా బలవత్తరమై చుట్టుపక్కల దేశాల్లో తలమానికమైంది.

ఇదంతా జరిగేక హయగ్రీవుడు ఒకరోజున చతురవర్మతో''నీ సామర్థ్యం అన్ని విధాలా ఋజువైంది. ఇక రాజ్యాన్ని చేపట్టు'' అన్నాడు.

అప్పుడు చతురవర్మ ''ప్రభూ! నేను త్రిరూపదేశపు మంత్రి కుమారుణ్ణి ప్రజాపాలనలో నా సామర్థ్యం ఋజువైందికదా ఇప్పుడు నాకు నా మాతృభూమిని సేవించుకోవాలని ఉన్నది'' అన్నాడు. హయగ్రీవుడి కేమనాలో తోచలేదు.

ఈలోగా అక్కడ త్రిరూప దేశంపై పొరుగురాజు యుద్ధం ప్రకటించాడు. ఆ పొరుగు రాజుకు కొన్ని సంపన్నదేశాలు సాయపడగలవని తెలిసింది. రాజు ధూపసేనుడు అస్వస్థుడిగా ఉండడంవల్ల రూపసేనుడు రాజ్యమేలుతున్నాడు, యుద్ధంచేస్తే రాజ్యమే పోతుందన్న భయంతో రూపసేనుడు సంధి ఒడంబడికకు సిద్ధంగా ఉన్నాడు.

ఇది తెలిసి చతురవర్మ త్రిరూపదేశానికి తిరిగి వెళ్లాడు. తన విజయాల గురించి తండ్రికి వివరించి చెప్పాడు. రూపసేనుడికి ధైర్యం చెప్పి యుద్ధానికి ప్రోత్సాహించాడు. స్వరూపదేశంతోపాటు మరికొన్ని సంపన్నదేశాలు త్రిరూపదేశానికి అండగా నిలిచాయి.

యుద్ధంజరిగింది. చతురవర్మ వ్యూహరచనలో త్రిరూపదేశానికి అఖండ విజయం లభించింది. పొరుగురాజు త్రిరూపదేశానికి సామంతుడైనాడు.

ఇంత జరిగాక చతురవర్మ ఇక ఊరుకోలేక ''రూపసేనా! రాజుగా నీవు సమర్థుడవుకాదు పాలనలో హితవాక్యములూ మన్నించవు. అన్ని విధాలా సమర్థుడినైన నాకీ రాజ్యాన్ని అప్పగించావంటే మనదేశాన్ని స్వరూపదేశాన్నిమించేలా చేస్తాను'' అన్నాడు రూపసేనుడితో.

రూపసేనుడు నివ్వెరపోయాడు. ఇప్పుడు చతురవర్మ తను కాదన్నా తన

రాజ్యాన్ని స్వాధీనం చేసుకోగల శక్తిమంతుడు. ఏ దారీ తోచక అతడు మంత్రినే సలహా అడిగాడు.

ఇది తెలియగానే మంత్రి చతురవర్మపై మండిపడ్డాడు. చతురవర్మ స్వార్థపరుడనీ, రాజద్రోహి అనీ, దేశద్రోహి అనీ నిందించాడు.

"నాలో స్వార్థంలేదు. మన ప్రజల క్షేమం కోరి నేను రాజును కావాలనుకుంటున్నాను. నా పాలనలో స్వరూపదేశ ప్రజలెంతగా సుఖపడ్డారో అందరికీ తెలుసు. మన దేశం యుద్ధంలో నెగ్గడానికి కారణం నేనేనని అందరికీ తెలుసు. ప్రజలు నన్ను కోరుతున్నారు. వారికి సేవ చేసి నా దేశానికి న్యాయం చేయడం నా బాధ్యత" అన్నాడు చతురవర్మ.

"అయితే ఆ ప్రజలు అభిమతమేమిటో నువ్వే స్వయంగా తెలుసుకుందువుగాని" అంటూ మంత్రి దేశంలో ఎన్నికలు ప్రకటించాడు. పోటీ రూపసేనుడికీ, చతురవర్మకూ మధ్య!

ఎన్నికల ప్రచారం ముమ్మరంగా జరిగింది. చతురవర్మతండ్రి కూడా రూపసేనుడి పక్షాన ప్రచారం చేసి గొప్ప రాజభక్తుడిగా, దేశభక్తుడిగా పేరు తెచ్చుకున్నాడు. స్వరూప దేశ ప్రజలు కోరుతున్నా ఆ దేశాన్ని వదిలి స్వదేశానికి రాజు కావాలనుకున్న చతురవర్మకు దేశభక్తుడిగా పేరు రాలేదు. అతడు ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయాడు.

చతురవర్మ పట్టరాని దుఃఖంతో "నాదేశాన్ని వదిలి వెళ్ళలేను. నా సలహాలు రూపసేనుడు పాటించే పక్షంలో యిక్కడే అతడికి మంత్రిగా ఉండి నా దేశాన్ని సేవించుకుంటాను" అన్నాడతడు తండ్రితో.

"మూర్ఖుడా! తనకంటె సమర్థుడినీ, బలవంతుడినీ ఏరాజూ సహించలేడు. నీకీ దేశంలో స్థానం లేదు. బ్రతకాలనుంటే తక్షణం స్వరూపదేశానికి పో!" అన్నాడు మంత్రి.

చతురవర్మ స్వరూపదేశానికి తిరిగివెళ్ళి హయగ్రీవుడిని కలుసుకుని జరిగింది చెప్పుకుని మహాప్రభూ! ఇంత జరిగేక మీ దేశప్రజలు నన్ను రాజుగా అంగీకరిస్తారా?" అనడిగాడు.

హయగ్రీవుడు మందహాసంచేసి —"నీవు నా తనయ మందాకినిని రక్షించి తెచ్చావు. అన్నమాట ప్రకారం మందాకినిని నీదాన్ని చేసి రాజ్యాన్ని నీపరంచేయాలి. లేకుంటే అది మావంశ ప్రతిష్ఠకు భంగం. ఇక ప్రజల సంగతంటావా? నే నామోదించిన వారెవరైనా వారూ ఆమోదిస్తారు. నామాట వారికి వేదవాక్కు. గద్దెనెక్కబోయేముందు ఇదే విషయం నువ్వు గుర్తుంచుకోవాలి. దేశమంటే మట్టికాదు, ప్రజలూకారు. దేశమంటే ప్రభువులు తెలిసిందా?" అన్నాడు.

ఎన్నోసార్లు తన అనుభవంలోకి వచ్చినప్పటికీ ఆ విషయమంత వరకూ తెలుసుకోనేందుకు సిగ్గుపడి చతురవర్మ వెంటనే మందాకినినీ, స్వరూప రాజ్యాన్నీ చేపట్టాడు. అటుపైన అతడి వంశస్థులా దేశాన్ని తరతరాలు పాలించారు.